నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644
సంచిక : 347 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 11-04-2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00

**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

అతిగ మాట,ప్రీతి నాదరించరెవరు,
ఆశపడగ(బోవు సంతసంబు,
అతియువద్దుమనకు మితియు
హద్దుననుచు
తెలుసుకున్నవారె తెలివిపరులు

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి

**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

# అమెరికాతో ఆటలొద్దు




- ఇరాన్‌కు జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరిక.
- ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా శాంతి చర్చలు.
- విశ్వసనీయతతో ఉండాలి, లేదంటే పరిణామాలు తీవ్రం: వాన్స్.
- పాకిస్థాన్ ప్రధాని మధ్యవర్తిత్వంలో దౌత్యపరమైన చర్చలు.
- ట్రంప్ ఆదేశాలతో రంగంలోకి వాన్స్, కుష్నర్ బృందం.

న్యూఢిల్లీ

అమెరికాతో ఆటలు ఆడాలనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇరాన్‌ను హెచ్చరించారు. పశ్చిమాసియాలో యుద్ధానికి విరామం ప్రకటించినందున శాంతి చర్చల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ అమెరికా వైఖరిని స్పష్టం చేశారు. తమ అధ్యక్షుడి ఆదేశాల మేరకు దౌత్యపరమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ సమయంలో ఇరాన్ తమతో

-మిగతా 2 లో



## బెంగాల్ ఓటర్లకు బీజేపీ తాయిలాలు

- మహిళలు, నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 సాయం
- ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ భారీగా ఉచిత హామీలు

న్యూఢిల్లీ,

ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకొనే భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీగా తాయిలాలు ప్రకటించింది. ప్రతి మహిళ, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందచేస్తామని వాగ్దానం చేసింది. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోపు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘాన్ని నియమిస్తామని హామీ ఇవ్వడంతోపాటు చొరబాటుదారుల పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తామని వాగ్దానం చేసింది.పోలీసు శాఖసహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కూడా బీజేపీ హామీ ఇచ్చింది.

-మిగతా 2 లో

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్

**మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ**


- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీలిమిటేషన్ ను రేవంత్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ

జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం.

-మిగతా 2 లో





## వైభవ్ దెబ్బ.. ఆర్సీబీ అబ్బా

**హేజిల్‌వుడ్‌ను కూడా వదల్లేదుగా..!**

- ఐపీఎల్ 2026లో ఆర్సీబీకి తొలి ఓటమి
- ఆర్ఆర్ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం
- వరుసగా నాలుగో విజయం సాధించిన ఆర్ఆర్

న్యూఢిల్లీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ హవా కొనసాగుతోంది. ఈ సీజన్‌లో రెండోసారి అతడు 15 బంతుల్లో హాఫ్ సెంచరీ స్కోరు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో శుక్రవారం జరిగిన మ్యాచులు ఈ చిచ్చరపిడుగు విధ్వంసం సృష్టించాడు. 26 బంతుల్లో ఏకంగా 78 పరుగులు చేశాడు. హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ లాంటి బౌలింగ్‌లోనూ ఊచకోత కోశాడు. దీంతో ఈ టోర్నీలో ఆర్ఆర్ వరుసగా నాలుగో విజయాన్ని సాధించింది. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది.ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్

-మిగతా 2 లో




## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

- పటిష్టమైన భద్రత నడుమ పాకిస్తాన్ రాజధాని
- నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీగా బందోబస్తు ఏర్పాటు

ఇస్లామాబాద్

అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు

-మిగతా 2 లో



## వివాదంలో మోనాలిసా పెళ్లి

- పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు
- భర్తపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు


2

## టోల్ ప్లాజాల వద్ద ఇక నో క్యాష్ పేమెంట్స్

- అమల్లోకి కొత్త నిబంధనలు



2



## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు

-మిగతా 2 లో




## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

- ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరు

హైదరాబాద్,

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

-మిగతా 2 లో

## 20న బీఆర్ఎస్‌లోకి జీవన్‌రెడ్డి

**జగిత్యాలలో భారీ బహిరంగసభ**

- ముఖ్యఅతిథిగా రావాలంటూ కేసీఆర్‌కు జీవన్‌రెడ్డి విజ్ఞప్తి
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో భేటీ
- మీతో కలిసి పనిచేయాలని ఆ దేవుడే పంపాడన్న మాజీమంత్రి
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

మర్కుక్

మాజీమంత్రి టి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 20న ఆయన గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు. అదేరోజు జగిత్యాలలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తున్నది. శుక్రవారం హైదరాబాద్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలిశారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఉన్న ఈ ఇద్దరు నేతలు, తాజా పరిణామాల నేపథ్యంలో అత్యంత ఆత్మీయంగా కలుసుకున్నారు.

-మిగతా 2 లో



## పాముసైనా నమ్మొచ్చు కాని బిజేపీని నమ్మలేం : మమత

2



# అమెరికాతో ఆటలొద్దు

మొదటి తరువాయి

ఆటలు ఆడాలని చూస్తే సహించబోమని వాన్స్ స్పష్టం చేశారు.ఆరు వారాలుగా క్షిపణుల మోతతో అట్టుడికిన పశ్చిమాసియాలో యుద్ధానికి విరామం ప్రకటించిన అమెరికా టెహ్రాన్‌తో దౌత్యపరమైన చర్చలకు సిద్ధమైంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఉన్నత స్థాయి బృందంతో కలిసి శుక్రవారం పాకిస్థాన్ బయల్దేరారు. టెహ్రాన్‌తో చర్చల కోసం మేము సిద్ధంగా ఉన్నాం. ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను అని పాకిస్థాన్‌కు వెళ్లడానికి ముందు వాన్స్ పేర్కొన్నారు.టెహ్రాన్‌తో దౌత్యపరమైన చర్చల విషయమై అధ్యక్షుడు ట్రంప్ మాకు కీలకమైన సూచనలు చేశారు. ఆయన మాట ప్రకారం ఇరాన్ విశ్వసనీయతతో చర్చలు జరిపితే మేము సానుకూలంగా స్పందిస్తాం. అలా కాకుండా వారు మాతో ఆటలు ఆడాలనుకుంటే మాత్రం చర్చలకు వచ్చిన బృందం వారి మాట అస్సలు వినదు. అయితే.. మేము మాత్రం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు సానుకూలంగా జరగడానికి ప్రయత్నిస్తాం' అని వాన్స్ వెల్లడించారు. అమెరికా, టెహ్రాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా దౌత్యపరమైన చర్చలకు చాలా ప్రాధాన్యం ఉంది. వాన్స్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్, జేర్డ్ కుష్నర్‌లతో కూడిన బృందం పాక్ ప్రధాని మధ్యవర్తిత్వంలో టెహ్రాన్ ప్రతినిధులుతో చర్చలు జరుపనుంది.

# బెంగాల్ ఓటర్లకు బీజేపీ తాయిలాలు

మొదటి తరువాయి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం సంకల్ప్ పత్ర పేరిట బీజేపీ శుక్రవారం ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మ్యానిఫెస్టో విడుదల చేస్తూ ఇది సోనార్ బంగ్లా నిర్మాణం కోసం రోడ్డుమ్యాపుగా అభివర్ణించారు.

# నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

మొదటి తరువాయి

ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ .. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా-ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వైభవ్ దెబ్బ.. ఆర్సీబీ అబ్బా

మొదటి తరువాయి


రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఇదే తొలి ఓటమి కావడం గమనార్హం. 202 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్‌కు వైభవ్ సూర్యవంశీ మెరుపు ఆరంభాన్ని అందించాడు. వైభవ్ సూర్యవంశీ (26 బంతుల్లో 78 రన్స్), ధ్రువ్ జురెల్ (43 బంతుల్లో 81 రన్స్) రాణించడంతో పవర్ ప్లే ముగిసే సరికి 97/1తో నిలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ పవర్ ప్లే ముగిసే సరికే 15 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసి.. ఆర్సీబీ నుంచి మ్యాచ్ లాగేశాడు.వైభవ్ ఔట్ అయిన కాసేపటికే హిట్‌మెయర్ (0), రియాన్ పరాగ్ (3) పెవిలియన్ చేరినా.. రవీంద్ర జడేజా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. జురెల్‌తో కలిసి అబేధ్యమైన ఐదో వికెట్‌కు 50 బంతుల్లో 68 రన్స్ జోడించాడు. 25 బంతుల్లో 24 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మ్యాచులో ఆర్ఆర్ 4 వికెట్లు కోల్పోయి 18 ఓవర్లలో మ్యాచ్ ముగించింది. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసింది. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది.అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ భారీ స్కోరు చేసింది. ఓ దశలో 2.5 ఓవర్లలో 45/1తో భారీ స్కోరుపై కన్నేసింది. ఆ తర్వాత 94/6, 125/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ చివర్లో కెప్టెన్ రజత్ పటీదార్ (40 బంతుల్లో 63 రన్స్), ఇంపాక్ట్ ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 రన్స్) సత్తాచాటడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 రన్స్ స్కోరు చేసింది.

# నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

మొదటి తరువాయి

ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## పామునైనా నమ్మొచ్చు కాని బీజేపీని నమ్మలేం : మమత



**కోల్‌కతా,ఏప్రిల్ 10**

ఈశాన్య రాష్ట్రాల ప్రజల నుంచి ఓట్లను సాధించగలమన్న నమ్మకం కోల్పోయినందునే బీజేపీ అస్సాం ఎన్నికల కోసం వెలుపల నుంచి ప్రజలను తీసుకువచ్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం ఆరోపించారు.ఉత్తర 24 పరగణాల జిల్లాలోని తెంతులియా వద్ద ఓ ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగిస్తూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కింద దేశంలోని అన్ని దర్యాప్తు సంస్థలు నిష్పాక్షితను కోల్పోయాయని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను బీజేపీ కొనేసిందంటూ ఆమె ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఓ రైలు నిండా 50,000 మందిని అస్సాంకు తీసుకువచ్చారు అని ఆమె ఆరోపించారు. పామునైనా నమ్మొచ్చునేమో కాని బీజేపీని మాత్రం కాదని ఆమె విమర్శించారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

మొదటి తరువాయి



ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# వివాదంలో మోనాలిసా పెళ్లి

**-పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు**
**-భర్తపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు**



**లక్నో,**

కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది.జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

మొదటి తరువాయి

కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.


# 20న బీఆర్ఎస్‌లోకి జీవన్‌రెడ్డి

మొదటి తరువాయి

వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. కేసీఆర్‌ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈనెల 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా కేసీఆర్‌ను జీవన్ రెడ్డి ఆహ్వానించారు. 'మీతో కలిసి పనిచేయాలని ఆ దేవుడే తనను పంపాడు.. తిరోగమనంలో ఉన్న కాంగ్రెస్‌పై యుద్ధం చేయాలి' అంటూ ఎమోషన్ అయినట్టు సమాచారం. కాగా కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తితో ఉన్న ఆయన ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. కేటీఆర్ ఆయనతో చర్చలు జరిపారు. గురువారం స్వయంగా జగిత్యాలకు వెళ్లి భేటీ అయ్యారు. ఈ క్రమంలో జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంగుల కమాలకర్, కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కె.విద్యాసాగర్‌రావు, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ గ్యాదరి బాలమల్లు, మాజీ జిల్లా చైర్మెన్ వసంత తదితరులున్నారు.

# టోల్ ప్లాజాల వద్ద ఇక నో క్యాష్ పేమెంట్స్

## అమల్లోకి కొత్త నిబంధనలు



**న్యూఢిల్లీ**

జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద టోల్ రుసుమును శుక్రవారం నుంచి నగదు రూపంలో చెల్లించే అవకాశం లేదని కేంద్ర రోడ్డు రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాలని స్పష్టం చేసింది.డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం లేని వాహనదారులకు ఇది ఇబ్బందికరమైనా.. టోల్ గేట్ల వద్ద భారీ వరుసలను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు ఈ కొత్త నిబంధనను అమలు చేస్తున్నట్టు ఓ సీనియర్ అధికారి తెలిపారు. మరోవైపు ఫాస్టాగ్‌తో కాకుండా యూపీఐతో చెల్లింపులు జరిపితే 1.25 రెట్లు ఎక్కువగా టోల్ చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్ తెలిపింది. ఈ నెల 1న ఫాస్టాగ్ వార్షిక పాస్ ధరను ఎన్‌హెచ్ఏఐ 2.5 శాతం పెంచడంతో దాని ధర రూ.3,075కు చేరుకొన్నది.

# షాద్‌నగర్ మున్సిపాలిటీలో ఇంటికి ఇంటికి పీఎన్జీ గ్యాస్ కనెక్షన్



**షాద్‌నగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ 23వ వార్డులో డీపీఎన్జీ అండర్‌గ్రౌండ్ గ్యాస్ పైప్‌లైన్ సిస్టమ్ ఏర్పాటు పనులను మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఎన్జీ గ్యాస్ కనెక్షన్ ద్వారా బరువైన సిలిండర్లతో ఇబ్బంది పడకుండా, నేరుగా పైప్ ద్వారా వంటింటికి సురక్షితమైన గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుందని తెలిపారు. అత్యంత భద్రతా ప్రమాణాలతో, 24 గంటలు, 7 రోజులు నిరంతరంగా గ్యాస్ అందుబాటులో ఉండే విధంగా ఈ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెంటయ్య, కాలనీ వాసులు కల్వ యాదగిరి, శేఖర్, అగ్గనూర్ నందు, కాపర్తి ప్రవీణ్, కైలాష్ నాథ్, పానుగంటి వెంకటేష్, మల్లేష్, రాకేష్, మాధవచారి, గంతల శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ నాయకుల ముందస్తు అరెస్ట్

**మర్రిగూడ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మర్రిగూడ మండల కేంద్రంలో "హలో ముదిరాజ్ -- చలో గాంధీభవన్ ముట్టడి" కార్యక్రమానికి తరలి వెళ్తున్న ముదిరాజ్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ముదిరాజ్‌లను బీసీ--డీ నుంచి బీసీ--ఏ వర్గంలో చేర్చుతామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో జరగబోయే ప్రతి ఎన్నికలో తమ సత్తా ఏంటో రేవంత్ ప్రభుత్వానికి చూపిస్తామని వారు స్పష్టం చేశారు.

# యువతికి హెచ్ఐవి రక్తం ఎక్కించిన ప్రేమోన్మాది

## మనస్థాపంతో యువతి ఆత్మహత్య



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన స్థానికులను కలచివేసింది. అన్నోజిగూడ రాజీవ్ గృహకల్పలో నివాసముంటున్న యువతి రమణి, బంధువు మనోహర్ (24)తో పెండ్లి జరగాలని పెద్దలు నిర్ణయించారు. అయితే, యువకుని తండ్రి ఎయిడ్స్ వ్యాధితో మరణించగా, తల్లికి కూడా హెచ్ఐవి ఉన్న నేపథ్యంలో రక్తపరీక్షలు జరిపి మనోహర్‌కు హెచ్ఐవి ఉన్నట్లు తేలడంతో పెండ్లి రద్దయింది. అయినా యువకుడు పెండ్లి జరగాలని పట్టుబట్టి, పదేపదే వేధింపులకు పాల్పడ్డాడు. చివరికి తన వద్ద ఉన్న హెచ్ఐవి రక్తాన్ని సిరంజిలో నింపి బలవంతంగా యువతికి ఎక్కించాడు. ఈ విషయంపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. తీవ్ర మానసిక వేదనకు గురైన బాధితురాలు ఆత్మహత్యకు పాల్పడింది. యువతీ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి.

# నల్లెల్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**మహబూబాబాద్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కురవి మండలం నల్లెల్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ రెంటాల కృష్ణ, ఉపసర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మన ఊరు -- మన గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ



**దేవరకొండ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కీ. శే. రామారావు సతీమణి సీనియర్ న్యాయవాది వరలక్ష్మి, కుమారుడు ఆశిష్ కలిసి "మన ఊరు -- మన గ్రంథాలయం" కార్యక్రమానికి విచ్చేసి దాదాపు 70కి పైగా పుస్తకాలను దానం చేశారు. చిన్న గ్రామాలలో కూడా లైబ్రరీలు నిర్వహించడం శుభపరిణామమని వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రంథాలయ వ్యవస్థాపకుడు నాగిళ్ల జున్నిద్దయ్య మాట్లాడుతూ, ఈ లైబ్రరీలో జ్ఞానవంతమైన పుస్తకాలతో పాటు పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు కూడా ఉన్నాయని, విద్యార్థులు, ఊరి ప్రజలు, మేధావులు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నెర్లపల్లి హెడ్‌మాస్టర్ పల్ల మధుసూదన్ రెడ్డి, ఎన్. వెంకటయ్య, ముత్యాలు, వెంకటయ్య శేఖర్, విజయ్, కె. అనిల్ పాల్గొని, మా లైబ్రరీకి పుస్తకాలు దానం చేయడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన జీపీ కార్యాలయం భవనం స్లాబ్ పూర్తి



**ఎలిగేడు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఎలిగేడు మండలం ర్యాకల్దేవుపల్లి గ్రామంలో ఈజీఎస్ నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనం స్లాబ్ పనులు పూర్తయ్యాయి. సర్పంచ్ మద్దెల రమాదేవి--సంపత్ స్లాబ్ పనులను ప్రారంభించి, త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి భవనాన్ని ప్రజల వినియోగానికి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగె శివకృష్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లకే షుగర్ వ్యాధి

## - ఘట్కేసర్‌లో 44 కేసులు నమోదు




**ఘట్కేసర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రస్తుత మానవ జీవన విధానంలో వయసుతో సంబంధం లేకుండా వ్యాధులు వ్యాపిస్తున్నాయి. జిల్లా హెల్త్ బులెటిన్‌లో వెలుగులోకి వచ్చిన వివరాలు ప్రజలను విస్తుపోయేలా చేశాయి. ఘట్కేసర్, పోచారం, ఉప్పల్, చెంగిచర్ల, కుషాయిగూడ సర్కిల్ పరిధిలో కేవలం 40 ఏళ్ల వయస్సు ఉన్న 44 మందికి షుగర్ వ్యాధి ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కొంతమందిలో బరువు తగ్గడం, కళ్ల మంటలు, తరచుగా మూత్ర విసర్జన, నీరసం వంటి లక్షణాలు కనిపించడంతో ఘట్కేసర్, ఉప్పల్ ప్రభుత్వ దవాఖానల్లో పరీక్షలు నిర్వహించగా షుగర్ వ్యాధి బయటపడింది. వైద్య బృందం తెలిపిన వివరాల ప్రకారం, జీవనశైలి మార్పులు, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ లోపం వంటి కారణాల వల్ల యువ వయసులోనే మధుమేహం పెరుగుతున్నదని స్పష్టమైంది. ప్రజలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచించారు.

# కరీంనగర్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు నూతన కమిటీ ఏర్పాటు

**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుల నియామక ప్రక్రియను చేపట్టేందుకు భారతీయ జనతా పార్టీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి నేతృత్వంలో కమిటీని నియమించారు. కార్పొరేషన్‌లో సమర్థులైన సభ్యులను ఎంపిక చేసే బాధ్యత ఈ కమిటీకి అప్పగించబడింది. ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జ్ బండారి శాంతి కుమార్ అధికారిక ప్రకటన విడుదల చేశారు.

# రెండవ రోజుకు చేరిన విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల సమ్మె



**మిర్యాలగూడ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ కార్యాలయ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె గురువారం రెండవ రోజుకు చేరింది. టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది తమ విధులను భహిష్కరించి విద్యుత్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరరావు, జేఏసీ మిర్యాలగూడ కార్యదర్శి నర్సింగ్ రాము, అధ్యక్షుడు నెమలి ఆదిరెడ్డి మాట్లాడుతూ, వారి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్‌గా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలీబ్ సాబ్, ఆనంద్, లలిత, సరిత పాల్గొన్నారు. అలాగే 1104 కార్యదర్శి నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు షఫీ ఖాన్, 327 కార్యదర్శి రాజేశ్వరరావు, అధ్యక్షుడు వై. ఆంజనేయులు, టీఆర్వీకేఎస్ కార్యదర్శి సైదులు, మైనారిటీ సంఘం అధ్యక్షుడు ఎం.డి. రిజ్వాన్, ఎస్సీ-ఎస్టీ కార్యదర్శి అశోక్, సబ్ డివిజన్ నాయకుడు దైద వెంకటరత్నం తదితరులు హాజరయ్యారు.

# ప్రజల క్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**వెల్దండ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రోగ్రాంలో భాగంగా వెల్దండ సబ్‌సెంటర్ పరిధిలో ఎన్సీడీ(అంటువ్యాధులు కాని వ్యాధులు) స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా హెల్త్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధు మాట్లాడుతూ, ప్రజలకు రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ, పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యులు తగిన చికిత్స అందించి ఉచితంగా మందులను పంపిణీ చేశారని పేర్కొన్నారు. ప్రజలందరూ తమ ఆరోగ్య స్థితిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, ఆరోగ్య సూత్రాలను పాటించాలని వైద్య బృందం సూచించింది. ఈ కార్యక్రమంలో హెల్త్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సింధు, హెల్త్ ఎడ్యుకేటర్ రాధ, పర్యవేక్షకులు మురళి కృష్ణ, మనోజ్ కుమార్, ఆరోగ్య కార్యకర్త జహంగీర్ బి, ఆశా కార్యకర్తలు అనిత, సుజాత, యాదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు



**తలకొండపల్లి, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సర్పంచ్ కడారి శేఖర్ యాదవ్ అన్నారు. జులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆయన సమక్షంలో మెడికల్ క్యాంపు విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలు పొందారు. వైద్యులు రోగులను పరీక్షించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు ఈ సేవలను వినియోగించుకున్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స పొందడం ఎంత ముఖ్యమో వైద్యులు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యమని సర్పంచ్ శేఖర్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ క్యాంపులో ఉప సర్పంచ్ ఇంద్రకంటి శ్రీశైలం గౌడ్, వార్డు సభ్యుడు జగదీష్ గౌడ్, ఏఎన్ఎం సునీత, లావణ్య, నర్సులు, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం

**మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్**



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని స్థానిక మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు వ్యవసాయ మార్కెట్ యార్డులో చెట్లు బాగా పెరిగి పాములు సంచరిస్తూ కాలనీలో ఉన్న ఇండ్లలోకి వస్తున్నాయని ఫిర్యాదు మేరకు స్పందించిన ఛైర్మెన్ పత్యనాయక్ శుక్రవారం మార్కెట్ యార్డు అవరణ ప్రాంతాన్ని పరిశీలించి మున్సిపాలిటీ సిబ్బందితో చెట్లను, చెత్తను తొలగించారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పారిశుద్ధ్యంపై కౌన్సిలర్లు, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. వార్డుల్లో ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీరు తదితర సమస్యలు మాత్రమే ఉంటాయని వాటి విషయం లో ఆయా కౌన్సిలర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉండాలని తర్వాత రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు.

# ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**- మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్**



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రతీ ఒక్కరు తమ దైనందిన జీవితంలో సమతుల ఆహారం తీసుకోవడం, నియమిత వ్యాయమం చేయడంతో పాటు ప్రజలు శాస్త్రీయ దృక్పథంతో కాపాడుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పత్యనాయక్ అన్నారు. 'ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ' ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు గుర్రం గుట్ట కాలనీలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఛైర్మన్ పత్యనాయక్ హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పని ఒత్తిడిలో పడి చాలా మంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. శారీరక శ్రమపైనా దృష్టి పెట్టి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో వ్యాయామానికి, సరైనా ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పొగ తాగడం, మద్యపానం వంటి చెడు అల వాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ తిరుపతి రెడ్డి అలీమ్, ఎఎన్ఎం సీతమ్మ, మాధవి, ఆశావర్కర్లు అలివేలు, నిర్మల, సంతోష, లక్ష్మి, విజయ సల్మా మరియు నాయకులు పూసల సత్యం, వరకుప్పల గణేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, లాలయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు




**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని అంబేద్కర్ సంఘం మాజీ సభ్యుల సమక్షంలో శుక్రవారం ఎస్సీ కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈర్లపల్లి అశోక్ బద్రి, ఉపాధ్యక్షుడిగా ఈర్లపల్లి లక్ష్మణ్ కుమార్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శి ఈర్లపల్లి శ్రీకాంత్, సహాయ కార్యదర్శులుగా ఈర్లపల్లి రాజు, ఈర్లపల్లి పవన్, కోశాధికారులుగా ఈర్లపల్లి మహేష్, ఈర్లపల్లి భాస్కర్, ఏఎస్ శివ, ఈర్లపల్లి శ్రీకాంత్ సలహాదారులుగా ఈర్లపల్లి ప్రకాష్, శివ, ఈర్లపల్లి గౌతమ్, ఈర్లపల్లి శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్లుగా ఈర్లపల్లి చందు, ఈర్లపల్లి శివ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారిని పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎక్వాయిపల్లి అంబేద్కర్ నూతన కమిటీ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందన్నారు.

# విద్యార్థులను 12 గంటలకే ఇంటికే పంపిన ప్రిన్సిపాల్




**మహేశ్వరం, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ విధుల్లో నిర్లక్ష్యం వహించి, పరీక్ష సమయం ముగియక ముందే విద్యార్థులను ఇంటికి పంపించడంతో వివాదం చెలరేగింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 8 నుండి సమ్మేటివ్--2 వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. విద్యాశాఖ డైరెక్టర్ ఛ కమిషనర్ నికోలస్ ఉత్తర్వుల ప్రకారం, 6వ--7వ తరగతులకు ఉదయం 9 నుంచి 11.30 వరకు, 8వ తరగతికి 9 నుంచి 11.45 వరకు, 9వ తరగతికి 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించాలి. అనంతరం మధ్యాహ్న భోజనం చేసి 12.30 ప్రాంతంలో విద్యార్థులను ఇంటికి పంపించాలి. అయితే ఏప్రిల్ 10న ఇంగ్లీష్ పరీక్ష సందర్భంగా, ప్రిన్సిపాల్ ఇ. గోపి 11.30లోనే అన్ని తరగతుల విద్యార్థుల నుండి జవాబు పత్రాలు తీసుకొని, 11.45 ప్రాంతంలో అసెంబ్లీ నిర్వహించారు. మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులను 12 గంటలకే ఇంటికి పంపించగా, ఉపాధ్యాయులు కూడా వెంటనే వెళ్లిపోయారు. పరీక్ష సమయం పూర్తికాక ముందే పేపర్లు తీసుకోవడం, విద్యార్థులను ముందుగానే పంపించడం పట్ల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలు, ఎఫ్ఆర్ఎస్ ముఖ గుర్తింపు హాజరు రికార్డులు పరిశీలిస్తే విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏ సమయానికి వెళ్లారో స్పష్టమవుతుందని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో ఇంటర్, పదవ తరగతి పరీక్షల్లో నిర్లక్ష్యం వహించినందుకు విధుల నుండి తప్పించబడినప్పటికీ, ప్రిన్సిపాల్ వ్యవహారశైలిలో మార్పు రాకపోవడం ఆశ్చర్యకరమని వారు విమర్శించారు. సదరు ప్రిన్సిపాల్‌పై అధికారులు తక్షణ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పలువురు లబ్దిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. లబ్ధిదారులు పథకాల కోసం దళారులకు, పార్టీల నాయకులకు డబ్బులు ఇచ్చి నష్టపోవద్దని సూచించారు. అధికారులు సైతం అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, మున్సిపల్ ఛైర్మన్ పత్యనాయక్, వైస్ ఛైర్మన్ తల్లోజు గీత ఆచారి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్, తహసిల్దార్ ఫహీం ఖాద్రి, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, అవ్వారి శివలింగం, పూసల సత్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, మెకానిక్ బాబా, విజయ్ నాయక్, దేవరశెట్టి మహేష్, కుమార్ గౌడ్, షాబొద్దీన్, శేఖర్ గౌడ్, ఇమ్రాన్ బాబా, రూపం వెంకట్ రెడ్డి, శివ, శ్రీధర్ నాయక్, ఆనంద్, పులికంటి మైసయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌లైన్ అలైన్‌మెంట్‌ను మార్చి రైతులకు న్యాయం చేయాలి..

**- కడ్తాల్ రైతులతో కలిసి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతుల పొలాల గుండా 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కడ్తాల్, కేశంపేట్ మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న 765 కేవీ 'బీదర్ – మహేశ్వరం' నూతన విద్యుత్ లైన్‌తో తలెత్తుతున్న సమస్యలపై శుక్రవారం వారు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఇతర రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో జేసీకి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటు వల్ల వ్యవసాయ భూముల వినియోగంపై, పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. రైతులు తమ పొలాలను సాగు చేసుకోలేకపోవడమే కాకుండా, క్రయవిక్రయాలకు కూడా వీలులేకుండా పోయి తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. అలాగే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో ఈ లైన్ల ఏర్పాటు వల్ల ఆ ప్రాంత అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. బాధిత రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన పోరాడతామని, అవసరమైతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. కాగా, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, గుదే రాములు యాదవ్, గూడూరు జంగారెడ్డి, గూడూరు పెంటారెడ్డి, కందికంటి శ్రీరాములు, గుదే పర్వత్ కుమార్ యాదవ్, గిరి యాదవ్, గోరేటి శ్రీశైలం, గోరేటి చంద్రశేఖర్, జంగయ్య, యాదయ్య, కేశవులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు రోడ్డు నిర్మాణం



**ఎలిగేడు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రైతులు తమ పంట పొలాలకు సులభంగా చేరుకునేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ తెలిపారు. ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా సెగ్రిగేషన్ రోడ్డు నుండి పొలాలను కలుపుతూ గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు, ట్రాక్టర్ యజమానులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్‌లైన్ అలైన్‌మెంట్‌ను మార్చి రైతులకు న్యాయం చేయాలి

**- కడ్తాల్ రైతులతో కలిసి జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రైతుల పొలాల గుండా 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ స్తంభాలు, తీగలు వేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కడ్తాల్, కేశంపేట్ మండలాల్లోని పలు గ్రామాల మీదుగా వెళ్తున్న 765 కేవీ 'బీదర్ – మహేశ్వరం' నూతన విద్యుత్ లైన్‌తో తలెత్తుతున్న సమస్యలపై శుక్రవారం వారు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఇతర రైతులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో జేసీకి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటు వల్ల వ్యవసాయ భూముల వినియోగంపై, పంటల ఉత్పత్తిపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. రైతులు తమ పొలాలను సాగు చేసుకోలేకపోవడమే కాకుండా, క్రయవిక్రయాలకు కూడా వీలులేకుండా పోయి తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. అలాగే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కడ్తాల్ మండల కేంద్రానికి సమీపంలో ఈ లైన్ల ఏర్పాటు వల్ల ఆ ప్రాంత అభివృద్ధి కుంటుపడుతుందని తెలిపారు. బాధిత రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి పక్షాన పోరాడతామని, అవసరమైతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు. కాగా, రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ ఉప సర్పంచ్ కడారి రామకృష్ణ, గుదే రాములు యాదవ్, గూడూరు జంగారెడ్డి, గూడూరు పెంటారెడ్డి, కందికంటి శ్రీరాములు, గుదే పర్వత్ కుమార్ యాదవ్, గిరి యాదవ్, గోరేటి శ్రీశైలం, గోరేటి చంద్రశేఖర్, జంగయ్య, యాదయ్య, కేశవులు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంబలి కేంద్రానికి విశేష స్పందన



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆమనగల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని క్లబ్ అధ్యక్షులు కె. గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గత పది రోజులుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఈ కేంద్రాన్ని ఆయన శుక్రవారం పర్యవేక్షించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా సామాన్య ప్రజలు, ప్రయాణికులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో చల్లటి రాగి అంబలి కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రతిరోజూ దాదాపు 250 మందికి అంబలిని పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సీనియర్ లయన్ జీ. చెన్న కిషన్ రెడ్డి రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం వేసవి కాలం ముగిసే వరకు కొనసాగుతుందని వివరించారు. సేవ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు మరియు సభ్యులు పిఆర్‌ఓ పాషా, లయన్ మహేష్, బిచ్య నాయక్, తరుణ్, జల్కం రమేష్ తదితరులు పాల్గొని ప్రజలకు అంబలిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సాయం అందిస్తున్న కడ్తాల్ క్లబ్ సభ్యులను ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు.

# నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**ఈఈ రామ్మోహన్ రెడ్డి**



**ఆమనగల్లు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామ్మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను డీఈ కోటయ్య తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఈఈ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రూ.17.50 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువలో వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పనుల్లో నాణ్యత లోపం ఉండొద్దని వేగవంతంగా పనులు చేయాలని ఆయన కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో కేఎన్‌ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, సైట్ ఇంచార్జ్ శంకర్, బాలకృష్ణ, గడిగే శీను తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలకు చేయూతగా విరాళాలివ్వండి

**- తూంబుచ్చిరెడ్డి**




**దేవరకొండ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** డిండి మండల కేంద్రంలో జరిగిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యుడు తూంబుచ్చిరెడ్డి మాట్లాడుతూ, కార్మిక--రైతు హక్కుల కోసం శతాబ్ద కాలంగా పోరాటాలు చేస్తున్న ఏకైక పార్టీ సిపిఐ అని పేర్కొన్నారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తూ ప్రజా హక్కులను హరించిందని విమర్శించారు. తెలంగాణలో 1200 మంది అమరవీరుల త్యాగాలతో సాధించిన ఆశయాలు నెరవేరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సిపిఐ పోరాటాలకు ప్రజలు విరాళాలు అందించి చేయూతనివ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు యండి మైనోద్దీన్, మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు బొల్లె శైలేష్, తిప్పర్తి విజేందర్ రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన మానేరు డ్యాం రహదారి



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందిన మానేరు డ్యాం పైకి వెళ్లే ఇన్‌పుట్--అవుట్‌పుట్ రహదారులు తీవ్రంగా దెబ్బతిని ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి. రహదారి పాడైపోవడంతో పాటు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడం ప్రమాదాలను మరింత పెంచుతోంది. రోడ్డుపైకి విస్తరించిన తుమ్మ చెట్లు, సన్నని వన్‌వే మార్గం కారణంగా వాహనాలు ఎదురెదురుగా వచ్చే సమయంలో ప్రమాదాలు తప్పడం కష్టమవుతోంది. వేసవి సెలవులు సమీపిస్తున్న నేపథ్యంలో డీర్ పార్క్, ఉజ్వల పార్క్ సందర్శించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున మానేరు డ్యాం వైపు తరలివస్తున్నారు. బోటింగ్ వంటి వినోద సౌకర్యాలు ఉండటంతో రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉంది.ఈ పరిస్థితుల్లో రహదారి దుస్థితి పర్యాటకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టి, సేఫ్టీ బ్యారియర్లు ఏర్పాటు చేయడంతో పాటు చెట్లను తొలగించాలని ప్రజలు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఘనంగా మహాశక్తి ఆలయంలో చండీయాగం



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ నగరంలోని చైతన్యపురి కాలనీ శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రతినెల కృష్ణపక్ష అష్టమి నాడు రుద్ర సహిత చండీయాగం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడుతోంది.దేశ ప్రజల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, పాడిపంటలతో సుఖసమృద్ధిగా జీవనం సాగించాలని సంకల్పంతో ఈ యాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరుగాంచిన ఈ ముగ్గురు అమ్మవార్ల ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందుతున్నారు.


# పదవీ విరమణ పొందిన పండితులకు ఘన సన్మానం



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్** : కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో ఆర్‌యుపిపి టి ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరంలో పదవీ విరమణ పొందుతున్న తెలుగు, హిందీ పండితులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ఎన్. కరుణాకర్ అధ్యక్షత వహించగా, క్యాంపు డిప్యూటీ అధికారి భగవంతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల పురోగతికి, విద్యార్థుల వికాసానికి భాషలు ఎంతో దోహదపడతాయని, ఇంతకాలం సేవలందించిన పండితులను సన్మానించడం ఆనందదాయకమని అన్నారు.క్యాంపు నిర్వహణ అధికారి అంజి రెడ్డి, సి.సి.ఓ--1 సుదర్శనం, సి.సి.ఓ--2 పి. అశోక్ రెడ్డి, సెక్టోరియల్ అధికారి అశోక్ రెడ్డి, ఏ.సి.ఓలు మల్లికార్జున, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌యుపిపి టి జిల్లా ప్రధాన కార్యదర్శి జేస్వీర్ సింగ్, రాష్ట్ర బాధ్యులు ఎం.డి. ఉమర్ అలీ, జహంగీర్, ఎం.డి. ఫాసిల్, సునీత, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎస్. కనకయ్య, జిల్లా బాధ్యులు ఎం.డి. వలి, దీపక్ మిరాణి తదితరులు పాల్గొని పదవీ విరమణ పొందిన తెలుగు పండితులు రవి, ప్రకాష్, అనురాధ మరియు హిందీ పండితురాలు మంజుల ఎస్.ఏ.ను సన్మానించి అభినందించారు.

# కరీంనగర్‌లో వివాహితపై అత్యాచారం

**నిందితుడు అరెస్ట్**




**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తీగలగుట్టపల్లిలో నివాసం ఉంటున్న ఒక వివాహితపై అత్యాచారం చేసిన నిందితుడు అక్షయ్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో పరిచయం ఉన్న ఈ వ్యక్తి, బాధితురాలి కుటుంబ సమస్యలను ఆసరాగా తీసుకొని తరచూ ఆమెను వేధించేవాడు. మద్యం సేవించి బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకోవాలని ఒత్తిడి చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడ్డాడు. ఫోటోలు చూపించి బ్లాక్‌మెయిల్ చేస్తూ, ప్రాణహాని చేస్తానని బెదిరించేవాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడిని తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకున్న అతని వద్ద మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, రిమాండ్‌కు పంపించారు. బాధితురాలికి ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# శాతవాహన రసాయన శాస్త్ర విద్యార్థుల క్షేత్ర పర్యటన



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
శాతవాహన విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీని సందర్శించారు. ఉపకులపతి ఉమేష్ కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూ పరిశోధనపై అవగాహన పెంపొందించుకోవాలని, రసాయన శాస్త్రంలో పరిశోధనల విస్తృతి విపరీతంగా ఉండటంతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని సూచించారు. విద్యార్థులు అధ్యాపకులతో కలిసి పరిశోధనశాలలను సందర్శించి పదార్థాల అనునిర్మాణం, స్వచ్ఛత, అయస్కాంత ధర్మాల ఆధారంగా నిర్ణయించే సాంకేతికత, ద్రవ్యరాశి నిష్పత్తులు, కృత్రిమ మేధస్సు వినియోగం, బయోగ్యాస్ ప్లాంట్ల ప్రయోజనాలు వంటి అంశాలపై మెలుకువలు నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు సరసిజ, రాజు, మధు, మల్లారెడ్డి, బోధనేతర సిబ్బంది ఖాలిద్, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# వీల్స్ మార్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌లో వీల్స్ మార్ట్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్గనైజర్ కిరణ్ సమన్వయంతో ఉద్యోగులు 23 మంది రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి, సెక్రటరీ ఊటుకూరి రాధకృష్ణ రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించారు. రెడ్ క్రాస్ సిబ్బంది సహకారంతో శిబిరం విజయవంతంగా జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత సమస్యను పరిష్కరించాలని కలెక్టర్కు వినతి

**కరీంనగర్ , ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బొమ్మకల్ 6వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు ఇసుక కొరత సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రాకు వినతిపత్రం అందజేశారు. ఇంతకు ముందు బొమ్మకల్ వాగు నుండి ఇసుక సరఫరా అయ్యేది. అయితే ఇప్పుడు అధికారులు తీయనీయకపోవడంతో లబ్ధిదారులు ఇతర గ్రామాల నుండి అధిక ధరలకు ఇసుక కొనవలసి వస్తోంది. నిర్మాణ రంగంలో మెటీరియల్ ధరలు పెరగడంతో లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కనీసం డివిజన్ పరిధిలోనే ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ది లక్ష్మణ్, పాశం తిరుపతి, గాలిపల్లి నారాయణ, గూడాల శ్రీనివాస్, ముతికే మల్లేశం మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం


- భూక్యా సంపత్ నాయక్



**హుస్నాబాద్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హుస్నాబాద్ మండలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు భూక్యా సంపత్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ నాట్లు పూర్తయినా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కాలేదని ఆయన ఆరోపించారు. గత ఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలు, మెంతా తుఫాన్ కారణంగా పత్తి, మక్కా, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు పెట్టుబడులు కూడా తిరిగి పొందలేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి రైతుల పాసుపుస్తకాలు, బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించినప్పటికీ ఇప్పటివరకు నష్టపరిహారం చెక్కులు అందలేదని విమర్శించారు. అలాగే సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం గత ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన బోనస్ మొత్తాలను ఇప్పటికీ జమ చేయలేదని ఆయన అన్నారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు, నష్టపరిహారం చెక్కులు, బోనస్ మొత్తాలను విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

## సమానత్వానికి మార్గదర్శి



భారతదేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఆయన జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటారు. సమానత్వం, విద్య, సామాజిక న్యాయం అనే విలువలకు ఆయన జీవితం ప్రతీకగా నిలిచింది. 1827 ఏప్రిల్ 11న పుణేలో జన్మించిన పూలే చిన్ననాటి నుంచే కుల వివక్షను అనుభవించారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని నమ్మి ముందుకు సాగారు. స్కాటిష్ మిషన్ పాఠశాలలో చదువుకున్న ఆయన పాశ్చాత్య ఆలోచనల ప్రభావంతో సమానత్వ భావనలను స్వీకరించారు. ఈ ఆలోచనలు ఆయనను సామాజిక సంస్కరణల దిశగా నడిపించాయి. తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి 1848లో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి చరిత్ర సృష్టించారు. మహిళా విద్యకు పునాది వేసిన మహానుభావుడిగా గుర్తింపు పొందారు. 1873లో సత్యశోధక సమాజ్ను స్థాపించి అణగారిన వర్గాల హక్కుల కోసం కృషి చేశారు. కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి సమానత్వం, సామాజిక న్యాయం కోసం సేవలు అందించారు. అనాథ పిల్లల కోసం ఆశ్రమాలు, వితంతువుల పునర్వివాహం, బాల్యవివాహాలు, ఆడశిశుహత్యలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సమాజంలోని బలహీన వర్గాలకు అండగా నిలిచారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న ఆయన జయంతిని జరుపుకోవడం ద్వారా ఆయన సేవలను స్మరించుకుంటారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటాలకు నివాళులు అర్పిస్తారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం సమానత్వం, విద్య, సేవ యొక్క ప్రాముఖ్యతను మనకు తెలియజేస్తుంది. ఆయన చూపిన మార్గం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిద్దాం.

**వ్యాసకర్త**
వేల్పుల మహేందర్
ఎమ్మెస్సీ, ఎంఏ, ఎం.ఎడ్



# అంగన్వాడీ టీచర్లకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఉద్బోధ



**తిమ్మాపూర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పిల్లల సంరక్షణ అంగన్వాడీ టీచర్ల ప్రథమ కర్తవ్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్ఎండీ కాలనీలోని దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ మహిళా ప్రాంగణంలో 197 అంగన్వాడీ టీచర్లకు సెల్‌ఫోన్లు, 15 మంది దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్‌సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో బోధనలో సాంకేతికతను జోడించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సెల్‌ఫోన్లు అందజేస్తోందని, టీచర్లు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా పెద్ద ఎత్తున ఉపకరణాలు అందిస్తున్నామని, అవి వారి దినచర్యలో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులకు సరైన పోషణతో పాటు విద్యాబోధన చేస్తే శారీరక, మానసిక వికాసం సాధ్యమవుతుందని, టీచర్లు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. జిల్లా సంక్షేమశాఖ అధికారి సరస్వతి మాట్లాడుతూ పిల్లల సంరక్షణ, బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దివ్యాంగుల సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, మేనేజర్ సుధారాణి, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో మల్హోత్రా, గ్రామీణ సీడీపీవో శ్రీలత, డీసీపీయూ రమేశ్, సర్పంచ్‌లు, సూపర్‌వైజర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన కోసం రాజీలేని పోరాటం





**పెద్దపల్లి, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేస్తామని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు స్పష్టం చేశారు. పెద్దపల్లి కమాన్ రోడ్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వబ్రాహ్మణులు ఆత్మార్పణలు చేసినప్పటికీ గత పాలకులు వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూసి మోసం చేశారని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం విచారకరమని పేర్కొన్నారు. తక్షణమే కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేశారు. సంఘం బలోపేతంపై మాట్లాడుతూ 2021 నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న ఎర్రోజు భిక్షపతిని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు మేరకు కలెక్టరేట్ల ముట్టడి, రాస్తారోకోలు వంటి ఉధృత పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. విశ్వకర్మలందరూ విభేదాలు పక్కనపెట్టి ఐక్యంగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ చారి, పట్టణ అధ్యక్షుడు నాగుల మల్యాల ప్రసాద్, జిల్లా, మండల కమిటీల ప్రతినిధులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహావిష్కరణ ఏర్పాట్ల పరిశీలన




**తిమ్మాపూర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తిమ్మాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఏర్పాట్లను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, భారత ఉప రాష్ట్రపతి బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలను నెలకొల్పినా అనుమతులు లేక ఆవిష్కరణ జరగలేదు. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులతో చేసిన ప్రయత్నాల ఫలితంగా అనుమతులు లభించాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు. తిమ్మాపూర్‌లో అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణకు అనుమతులు పొందడంలో కీలక పాత్ర పోషించినందుకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను దళిత సంఘాల నేతలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులు, అంబేడ్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## ఖాసీంపేట మానసా దేవి ఆలయానికి బంగారం తూకంచేసే యంత్రం విరాళం



**గన్నేరువరం, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గన్నేరువరం ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మానసా దేవి ఆలయానికి గోల్డ్ కాంట్ వెయిట్ మిషన్ అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ భక్తులు సమర్పించే బంగారం, వెండి ఆభరణాలను కొలవడం సులభతరం అవుతుందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఇండియన్ బ్యాంక్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ యంత్రం భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

## చెత్తాచెదారంతో అపరిశుభ్రతకు నిలయంగా మారిన ప్రధాన రహదారి



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ పట్టణంలోని కళ్యాణి గార్డెన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి చెత్తాచెదారం పేరుకుపోవడంతో అపరిశుభ్రతకు నిలయంగా మారింది. రహదారి పక్కనే పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త కుప్పలు పేరుకుపోవడంతో అటుగా వెళ్లే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేరుకుపోయిన చెత్త వల్ల తీవ్రమైన దుర్వాసన వ్యాపించి ప్రయాణం నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగంగా చెత్త వేయడం వల్ల ఈగలు, దోమల బెడద పెరిగి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.కళ్యాణి గార్డెన్ వంటి ముఖ్యమైన ప్రదేశానికి ఎదురుగా చెత్త కుప్పలు ఉండటం పట్టణ అందాన్ని దెబ్బతీస్తోందని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించి, ఇక్కడ చెత్త వేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వీర ధ్యాన ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన

**గన్నేరువరం, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మైలారం మల్లికార్జున స్వామి దేవస్థానంలోని క్షేత్రపాలకుడు శ్రీ వీర ధ్యాన ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.దాతలు నాగవెల్లి ముచ్చవ్వ, సంతోష్ కుమార్--పద్మావతి సహకారంతో ఆలయం రూపుదిద్దుకోగా, బ్రహ్మశ్రీ మామిడాల నాగ సాయి శర్మ పర్యవేక్షణలో గణపతి పూజ, కలశ పూజ, గోపూజ వంటి శాస్త్రోక్త కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని భక్తులకు భక్తి వాతావరణాన్ని కలిగించాయి.

## ప్రమాదకరంగా మారిన కరెంటు స్తంభం



**గన్నేరువరం, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** గన్నేరువరం మండలం మైలారం గ్రామంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద మైకుల కోసం ఏర్పాటు చేసిన స్తంభాలలో ఒకటి ప్రమాదకరంగా ఒరిగిపోవడంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండగా, ఈ స్తంభం ఎప్పుడైనా పడిపోతుందేమోనని వాహనదారులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కమిటీ వెంటనే చర్యలు తీసుకుని స్తంభాన్ని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

### జనాభా లెక్కల సేకరణలో ఎస్జీటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని వినతి



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మే 11 నుంచి జరగనున్న జనాభా లెక్కల సేకరణలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ సెకండరీ గ్రేడ్ టీచర్లను సూపర్వైజర్లుగా నియమించాలని, ఎన్యుమరేటర్లుగా ఎస్జీటీలకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర జనాభా లెక్కల డైరెక్టర్ భారతి హోళీకేరి వద్ద వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల వెంకటేశం పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా గవర్నమెంట్ హాస్పిటల్ సేవలు

వేసవి లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి ప్రజలకు పిలుపునిచ్చిన కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ వీరా రెడ్డి



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల రద్దీ గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఓపీ విభాగంలో ఉదయం నుంచే పెద్ద ఎత్తున ప్రజలు వైద్య సేవల కోసం తరలివస్తున్నారు. జ్వరాలు, డీహైడ్రేషన్, తలనొప్పి, వాంతులు, చర్మ సమస్యలతో బాధపడుతున్న వారు అధికంగా ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారు.ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. ఎండదెబ్బ (హీట్ స్ట్రోక్) నుంచి రక్షణ కోసం మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు మరియు శారీరకంగా బలహీనంగా ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ లేదా తలను కప్పుకునే వస్త్రం ఉపయోగించుకోవాలని, సూర్యకిరణాల నుంచి రక్షణ పొందాలని సూచించారు. తెల్లని లేదా లేత రంగుల కాటన్ దుస్తులు ధరించడం శ్రేయస్కరమని, బిగుతుగా ఉండే నైలాన్ మరియు సింథటిక్ దుస్తులను పూర్తిగా నివారించాలని తెలిపారు.శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవడం అత్యంత ముఖ్యమని, రోజుకు కనీసం 3 నుండి 4 లీటర్ల వరకు నీరు తాగాలని వైద్యులు సూచించారు. మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీరు, గ్లూకోజ్ పానీయాలు వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదని తెలిపారు. దోసకాయ, పుచ్చకాయ, కర్బూజ వంటి నీరు అధికంగా ఉండే పండ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి తేమ అందుతుందని పేర్కొన్నారు.బయట నిల్వ ఉంచిన ఆహారం లేదా కాలుష్యానికి గురైన నీరు తీసుకోవడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిశుభ్రమైన ఆహారం మాత్రమే తీసుకోవాలని హెచ్చరించారు. వేడి కారణంగా అలసటగా అనిపించినప్పుడు వెంటనే విశ్రాంతి తీసుకోవాలని, అవసరమైతే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో తగినంత వైద్య సిబ్బంది, ఔషధాలు అందుబాటులో ఉంచామని ఆసుపత్రి సూపరిండెంట్ వీరారెడ్డి తెలిపారు. ప్రజలు నమ్మకంగా ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎం.డి.పీ. సుజన్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి రావాలని, ఎండదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స తీసుకుంటే ప్రాణాపాయం నివారించవచ్చని స్పష్టం చేశారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చెయ్యాలి



**పెద్దపల్లి, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 14న జరగనున్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి ఎం. రవీందర్ పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు బస్ స్టాండ్ వద్ద అంబేడ్కర్ చౌరస్తాలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు.

## అర్రివే--అలీవ్ పేరుతో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఏప్రిల్ 13 నుంచి 18 వరకు 'అర్రివే--అలీవ్' పేరుతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించనున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ కమిటీల ఏర్పాటు, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఏప్రిల్ 18న 'నో ఫైన్ డే' నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా వేయకుండా కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాద రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో కృష్ణయ్య



**వెల్దండ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండల తిమ్మినోనిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించారు. కూలీలకు కనీస వసతులు కల్పించాలని, ఎక్కువ సంఖ్యలో పనికి రావడానికి చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి, మేట్‌లకు సూచించారు.నర్సరీ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల--ఉపాధ్యాయుల హాజరు తనిఖీ చేసి, విద్యార్థుల నైపుణ్యాన్ని పరీక్షించారు.ఈ సందర్శనలో లక్ష్మణ్, ఎంపీఓ ఈశ్వర్, ఏపీఓ అరుణ, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, టి.ఎ. ముడావత్ శారద, సర్పంచ్ గిరి, రాంచెంద్రయ్య, మేట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై జేఏసీ ఆవేదన




**పెద్దపల్లి, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆర్టిజన్ కార్మికులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ తూళ్ల నాగరాజు విమర్శించారు.జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తమకు ఏపీఎస్ఈబీ రూల్స్ అమలు చేయాలని, విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని, 2016 నుంచి మిగిలిపోయిన కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఒకే సంస్థలో పనిచేసే వారందరికీ ఒకే రూల్స్ వర్తింపజేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జేఏసీ కో కన్వీనర్ ఈ ప్రసాద్, జిల్లా కన్వీనర్ కలీమోద్దిన్, సతీష్‌రావు, రవి, నర్సింగం సింగమల్ల తదితరులు పాల్గొన్నారు.


## విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెకు సిఐటియు మద్దతు



**కరీంనగర్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** విద్యుత్ ఆర్టిజన్ల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ, ఆర్టిజన్లు ఒక కేటగిరీగా ఏర్పడినప్పటి నుండి వారికి ఎపిఎస్ఇబి రెగ్యులేషన్స్ వర్తింపజేయాలని, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారని తెలిపారు.ఏప్రిల్ 8 నుండి ప్రారంభమైన సమ్మెకు సిఐటియు మద్దతు ఇస్తున్నదని, విద్యుత్ సంస్థలోని శాశ్వత ఉద్యోగులు కూడా ఐక్యంగా నిలిచి యాజమాన్య ఎత్తుగడలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టిజన్ల స్థానంలో శాశ్వత ఉద్యోగులకు డ్యూటీలు వేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఉద్యోగులు ఐక్యతతో ఉంటే డిమాండ్లు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. సామాన్య ప్రజానీకం కూడా ఆర్టిజన్ల సమ్మెకు మద్దతుగా నిలవాలని, రాష్ట్రంలోని కార్మిక వర్గం యావత్తు యూనియన్ల అనుబంధాలకతీతంగా ఈ పోరాటానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గీట్ల ముకుంద రెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సంతోష్, నాయకులు నౌప్సీలాల్, శివకృష్ణ, ఆర్టిజన్స్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పిఏ పల్లి ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాల మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బాలు నాయక్, అనంతరం అంగడిపేటలో 100 వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 1,00,116 చొప్పున పంపిణీ చేశారు. మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా ఇప్పటివరకు 2.65 కోట్ల ప్రయాణాలు జరిగి కుటుంబాలకు ?10,000 కోట్ల పొదుపు కలిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిని సమయానికి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పంచాయతీ బడ్జెట్‌ను అత్యవసర అవసరాలకు మాత్రమే వినియోగించాలని సర్పంచులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ జయశ్రీ, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ టెక్నాలజీతో 23 మొబైల్ ఫోన్లు రికవరీ



**తుక్కుగూడ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) సాంకేతికతను వినియోగించి పోలీసులు 23 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు. స్టేషన్ ఆవరణలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి, రికవరీ చేసిన ఫోన్లను యజమానులకు అప్పగించారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి సాంకేతిక సాయంతో ఫోన్లను వెతికిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీ నారాయణ రెడ్డి, క్రైమ్ టీంను రాజేంద్రనగర్ ఏసీపీ, శంషాబాద్ డిసిపి అభినందించారు. మొబైల్ పోయినప్పుడు వెంటనే ఫిర్యాదు చేసి సీఈఐఆర్ సేవలను వినియోగించాలని పోలీసులు సూచించారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా హెల్త్ అవేర్‌నెస్




**మహబూబాబాద్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
టీజీఎస్ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ డిపోలో హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ జరిగింది. తార్నాక హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ప్రశాంతి ఉద్యోగులకు ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార అలవాట్లపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి. కళ్యాణి, ట్రాఫిక్ సూపర్వైజర్ ఎంఎఫ్ పాపిరెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీమన్నారాయణ, సెక్యూరిటీ ఇన్‌చార్జ్ పీ.ఎం. రెడ్డి, సిబ్బంది, గ్యారేజ్ ఉద్యోగులు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ శుక్రవారంతో గ్రామం పరిశుభ్రత



**ఎలిగేడు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రాములపల్లి గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్‌ను ఇంటిలోనే సెగ్రిగేషన్ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించడం వల్ల పరిశుభ్ర గ్రామాలుగా మారుతాయని సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వివోఏ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిట్ ఫండ్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితుని అరెస్ట్




**మహబూబాబాద్, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిట్ ఫండ్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితుడు అజ్మీరా మంగీలాల్ను మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2017 నుంచి "ఓం శ్రీమన్నారాయణ చిట్ ఫండ్ ప్రై.లి" పేరుతో వ్యాపారం చేస్తూ అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పలువురి వద్ద డబ్బులు వసూలు చేసి తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు బాధితుల ఫిర్యాదులపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడు మోసం చేసినట్లు ఒప్పుకోగా, సంబంధిత పత్రాలు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ప్రజలు ఇలాంటి చీట్టిలలో పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు.


# ఆపత్కాలంలో పేదలకు ఆర్థిక చేయూత

-- సీఎం రిలీఫ్ ఫండ్



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పేదలకు వరంగా సీఎం సహాయనిధి మారిందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య అన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు నూకం బాలరాజు, చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో అందజేశారు. వేలాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఏటా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు చలివేంద్రం ప్రారంభం



**ఎలిగేడు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో నానేస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం (ఉచిత త్రాగునీటి సరఫరా) శనివారం ప్రారంభమవుతుంది. వేసవిలో మండల ప్రజలు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు అధ్యక్ష--కార్యదర్శులు కట్ల సత్యనారాయణ కోరారు.

# బీఎల్వోలకు అవగాహన కార్యక్రమం



**ఎలిగేడు, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
మండలంలోని బీఎల్వోలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎన్నికలు)పై అవగాహన కల్పించారు. ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల లిస్టుతో మ్యాపింగ్ చేయాలని, పొరపాట్లకు తావివ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, నాయబ్ తహసీల్దార్ అనిల్ కుమార్, గిర్దవార్లు జయలక్ష్మి, చంద్రశేఖర్, జీపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


## సెల్ఫీ( స్వీయ చిత్రం) మోజు

సెల్ఫ్ కంట్రోల్ లేకుండా
సెల్ఫీ తీసుకుని
సెల్ఫ్ గా చస్తున్నారు
ఎన్ని దుర్ఘటనలు జరిగినా
చోద్యం చూస్తున్నారు
యాది మరుస్తున్నారు
సెలయేటి దారలను
ఆస్వాదించు
కానీ....
నీ కన్నవారి
కన్నీటి దారలకు
కారణం కాకు
ప్రకృతి అందాలకు
అనుభూతి చెందు
కానీ....
వికృతి చేష్టలను
చేయబోకు
సెల్ లోని ఫోటో చూసి
నీవు మురుస్తావు
మైమరుస్తావు
నీ మురిపెం
తాత్కాలికం
ఫ్రేమ్ లోని ఫోటోకు
దండ వేసి
దండం పెట్టి
గుండెలవిసేలా
రోధిస్తారు నీ ఆత్మీయులు
ఈ బాధ
శాశ్వతం
చిత్ర విచిత్రమైన
ఈ సెల్ ప్రపంచంలో
స్వీయ చిత్రం కన్నా
నీ బ్రతుకు చిత్రం మిన్న
ఆలోచించు...
పరివర్తన చెందు..

సిహెచ్. శ్రీనివాస్
ఉపాధ్యాయుడు
జడ్పీహెచ్ఎస్ కనుకుల



# సన్న బియ్యాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలి



**మర్రిగూడ, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అర్హులైన ప్రతి రేషన్ కార్డు దారుడు సన్న బియ్యం సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ ఓబీసీ నాయకుడు నారోజు కుమారస్వామి పత్రిక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నాణ్యతతో కూడిన సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తోందని, ఏప్రిల్--జూన్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి అందజేయనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనలో భాగంగా ఉచిత రేషన్ బియ్యం, అటల్ పెన్షన్ యోజన, సురక్ష భీమా యోజన, స్వచ్ఛ భారత్, జననీ సురక్ష, మధ్యాన భోజనం, సుకన్య సమృద్ధి వంటి 60 పథకాల ద్వారా గ్రామీణ ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతోందని తెలిపారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగార్జునసాగర్ హైవే నుంచి మొగుళ్లవంపు రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ మస్కు అనిత, ఉపసర్పంచ్ మంగ కృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇప్పటికే రూ. 1.5 కోట్లు కేటాయించారని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ భాస్కర్, మస్కు నర్సింహా, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.